
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 29 అక్టోబర్ 2025

# చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

పుట్టపర్తి, అక్టోబర్ 28 (అనంత ప్రభ)

శ్రీసత్యసాయి జిల్లా, పుట్టపర్తిలో సాయి ఆరామం నందు బహుజన్ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అంపావతిని గోవిందు గారి అధ్యక్షతన చంద్రబాబు స్థానిక సంస్థల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న హామీని అమలు చేయాలని సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గౌరవ బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎల్.వందన్ కుమార్ గారు హాజరయ్యారు.

సభా అధ్యక్షులు అంపావతిని గోవిందు గారు మాట్లాడుతూ "ఈ భూ ప్రపంచం మీద బీసీలను మోసం, దగా చేసిన, చేస్తున్న ఏకైక వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మాత్రమే" అని నిస్సందేహంగా చెప్పవచ్చు. మీరు చూడండి రాష్ట్ర చరిత్రలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి ఐదు సంవత్సరాల పదవి కాలం ముగియక ముందే ముందస్తు ఎన్నికలు జరగలేదు. కేవలం ఇప్పుడు మాత్రమే ఈ ప్రక్రియ జరిగే పరిస్థితి కనబడతావుంది. వాస్తవానికి ప్రస్తుతం ఉన్న స్థానిక సంస్థల పదవి కాలం 2026 మార్చి వరకు ఉంది. ప్రతిపక్ష పార్టీ వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి గారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ బలగాలను ఉపయోగిస్తేనే పాల్గొంటా లేదంటే పాల్గొనను అనే తరహాలో చేతులు ఎత్తేసిన పరిస్థితి కనబడతావుంది. ఇది చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వానికి ఎదురులేని ఏకపక్ష పరిస్థితి. ఇక పైగా కూటమి ప్రభుత్వానికి 3సం.ల 7నెలలు కాలం వుంది. మరి ఎందుకు 3నెలలు ముందే ముందస్తు ఎన్నికలకు వెళ్లుతున్నారు అంటే.

ఎప్పుడైతే బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ బందెల గౌతమ్ కుమార్ గారి పిలుపు మేరకు 18.8.2025న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు 9.7.2012న ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దీనిని గమనించిన సీఎం చంద్రబాబు గారు కేవలం 15 రోజుల్లో అంటే 3.9.2025న రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ లెటర్ రాసిందనే పేరుతో తాను ఇచ్చిన హామీ 50 శాతం బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయకుండా ఎగరగొట్టేందుకు, బీసీ నినాదం బలపడక ముందే స్థానిక సంస్థల ముందస్తు ఎన్నికలకు వెళ్లడం జరుగుతావుంది.

నిజానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గారు 2013 జూలైలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ తో సర్పంచ్ ఎన్నికలు జరిపారు. వీరి ఐదు సంవత్సరాల పదవి కాలం 2018 జూలైలో ముగిసింది. 2018లో సీఎంగా ఉన్న చంద్రబాబు గారు 9.7.2012న ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని అమలు చేయాలి. కాని ఆ మేరకు 50 శాతం అమలు చేయాల్సి వస్తుందనే దురుద్దేశంతోనే అప్పటి వరకు అమలౌతున్న 34 శాతంపై కోర్టుకు వెళ్లారని ఎన్నికలు జరపలేదు.

ఆ తరువాత అధికారం మారి సీఎంగా ఉన్న వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు కోర్టు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందని ఎన్నికలు జరపడంతో దాదాపు 16,500 పదవులను బీసీలు కోల్పోవడం జరిగింది. ఆ సందర్భంలో కోర్టుకు పోయిన రెడ్డి గారు, సీఎం జగన్ మోహన్ రెడ్డి గారితో దిగిన ఫోటోను ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రికల్లో వేసి జగనే కోర్టుకు పంపారని రాశారు. జగన్ గారితో ఫోటో దిగిన అదే రెడ్డి గారు చంద్రబాబు గారితో దిగిన ఫోటోను సాక్షి పత్రికలో వేసి చంద్రబాబే కోర్టుకు పంపారని రాశారు. నిజానికి చంద్రబాబు గారు 2018 జూలైలోనే 2014 ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం స్థానిక సంస్థల్లో



బీసీలకు 50 శాతం రిజర్వషన్ అమలు చేస్తామన్న హామీని అమలు చేసి ఉంటే ఇంతటి తీరని అన్యాయం బీసీలకు జరిగి ఉండేది కాదు.

తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అంటూ నిత్యము భ్రమింప చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు గారు 1995లో సీఎం పదవి, టిడిపి రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు బీసీలను మోసం చేస్తూ రావడం జరుగుతావుంది. ముఖ్యంగా చట్టసభల్లో బీసీలకు 33 శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించాలని ఏ శాస్త్రీయ గణాంకాలు ప్రకారం తీర్మానం చేశారో కాని కేంద్రానికి 2004కు ముందు ఒకసారి, 6.9.2014న రెండవసారి, 18.9.2024న మూడవసారి పంపి ఇలా 20సంవత్స-రములకు పైగా బీసీలను మోసం చేస్తూ రావడం జరుగుతావుంది.

9.7.2012న ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం 33 శాతం అంటే 60కి పైగా టిడిపి తరపున బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు 2014, 2019, 2024 ఎన్నికల్లో బీసీలకు టికెట్లు ఇవ్వాల్సి ఉంది. కాని ఒకసారి కూడా 60 టికెట్లు ఇవ్వలేదు. అలాగే ఇదే డిక్లరేషన్ నందు విద్యా – ఉద్యోగాల్లో బీసీలకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను 33 శాతానికి పెంచడం, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు తోపాటు అదనపు సదుపాయాలు ఇలా అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కాని వీటిలో ఏ ఒక్కటి ఇప్పటికి అమలుకు నోచుకోలేదు.

2024 ఎన్నికలకు ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామనే హామీ, బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అనే హామీని ప్రకటించడం జరిగింది. ఈ రెండింటిలో ఏ హామీ అత్యంత కీలకమైనది అంటే, ఎవరిని అడిగినా చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ అనేదే చెపుతారు. కాని ఈ 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపే హామీపై సమగ్రమైన చర్చ జరపకుండా, ఒక కమిటి వేయకుండా, ఒక సాధారణ అంశంగా నేరుగా 18.9.2024న రాష్ట్ర మంత్రి మండలి తీర్మానం చేసి కేంద్రానికి పంపింది.

అయితే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అనే హామీని అమలు చేయుటకు మాత్రం 8 మంది మంత్రుల కమిటీ వేయడం జరిగింది. దీనిని బట్టి మనకు ఏమి అర్థమవుతుంది చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం చేసిన తీర్మానం ఎన్నిసార్లు కేంద్రానికి పంపినా కేంద్రం పట్టించుకోదు. అంటే దీని అర్థం ఇది ఉత్తుత్తిదే. ఈ ఉత్తుత్తి హామీతో దాదాపు 20 ఏళ్లకు పైగా రాష్ట్రంలో బీసీలను పక్కాగా, సులభంగా బురిడి కొట్టించి మోసం చేసి చంద్రబాబు గారు తన పబ్బం గడుపుకోవడం జరుగుతావుంది.

అలాగే ఒక రూపాయి ఖర్చు అవసరం లేని బీసీ రక్షణ చట్టం అమలును పూర్తిగా కాలయాపన చేయుటమనేదే చంద్రబాబు గారి పక్కా ప్రణాళిక. ఈ పక్కా ప్రణాళికలో భాగమే 8 మంది మంత్రుల కమిటీ ఏర్పాటై దాదాపు ఒక సంవత్సరం పైన అయినా బీసీ రక్షణ చట్టం అమలుకు ఉలుకూపలుకు లేదు.

ఇదే డిక్లరేషన్ లోనే టిడిపి అధికారలోకి వచ్చిన వెంటనే 50ఏళ్లు నిండిన ప్రతి బీసీకి నెలకు రూ. 4000/– పింఛన్ ఇస్తామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి దాదాపు 17 నెలలు అవుతోంది. కనుక ప్రతి బీసీకి ఈ ప్రభుత్వం రూ.68 వేలు బాకీ పడింది. కనీసం ఇప్పటి నుంచైనా బాకీపడ్డ రూ.68 వేలతో పాటు ప్రతి నెలా రూ.4000/– లు పింఛన్ ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్నది.

కోర్టు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడానికి ప్రధాన కారణం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదనేది సారాంశం. మరి ఇది తెలిసి కూడా చంద్రబాబు గారు 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం అమలు చేస్తామని పొందుపరచారు. ఇప్పుడు చంద్రబాబు గారు ఇచ్చిన హామీ మేరకు 34 శాతం అమలు చేస్తే 50 శాతం దాటుతుంది. కనుక 34 శాతం అమలు చేసినా, 50 శాతం అమలు చేసినా 50 శాతం దాటుతుంది. వాస్తవానికి మా "బహుజన్ సమాజ్ పార్టీ" రాష్ట్రంలో "సమగ్ర కుల జనగణన" చేసి బీసీల జనాభా ఎంత శాతం ఉన్నదో అంత శాతం వాటా అన్ని రంగాల్లో ఇవ్వాలని ఉద్యమం చేసింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి 1.3.2027 నుంచి జాతీయ జనగణనలో కులగణన చేస్తామన్న షెడ్యూలు స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం జరిగే పరిస్థితి వుంది. కనుక తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అంటూ నిత్యమూ చంద్రబాబు గారు చెబుతూ ఉంటారు కదా! ఆ మేరకు చంద్రబాబు గారు బీసీలపై తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకునేందుకు, 20 ఏళ్లకు పైగా బీసీలను మోసం చేస్తున్నప్పటికి కనీసం ఈ ఒకసారైనా మోసం చేయకుండా మీరు ఇచ్చిన హామీని 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో 50 శాతం అమలు చేస్తామని పొందుపరిచిన హామీని అమలు చేయాలని బీఎస్పీ డిమాండ్ చేస్తున్నది.

ఇది అమలు అయ్యేందుకు బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులతో పాటు వైఎస్ఆర్సీపీ, కాంగ్రెస్, బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం మరియు ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు ఒత్తిడి తేవాలని మనవి చేస్తున్నాము. అలాగే మహాత్మా జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి సందర్భంగా 28.11.2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు "మహాధర్నా" ధర్నా చౌక్ (అలంకార్ సెంటర్) విజయవాడ నందు జరుపబడును. కావున యావన్మంది బహుజనులు ముఖ్యంగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మనవి చేస్తున్నాము.

ఇందులో పాల్గొన్నవారు:– నల్లమాడ మాజీ ఎంపిపి అగిశం ప్రతాప్, కొత్తచెరువు మాజీ జడ్పీటీసీ గఫూర్, బీఎస్పీ జిల్లా ఇన్ ఛార్జ్ ఎ. సుబ్బరాయుడు, బీఎస్పీ ఇన్ ఛార్జ్ ఇందివర్, బీఎస్పీ జిల్లా కార్యదర్శి యాటగిరి ప్రసాద్, బహుజన నాయకులు కె.ఆర్.హరిప్రసాద్, ఎంపీటీసీ అంజినేయులు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, బీసీ నాయకులు కనుముక్కల లక్ష్మన్న, రజక సంఘం నాయకులు శివప్ప, శ్రీనివాసులు, గంగన్న, జర్నలిస్ట్ శివశంకర్, వేమనారాయణ, తలుపుల నారాయణ, ఆర్టీసీ నారాయణ, గంగరాజు, నాగరాజు, అక్కులప్ప, లక్ష్మీనారాయణ, రమణ, ఓబులపతి, రామచంద్ర, రహంతుల్లా, ఈశ్వరయ్య, రమణనాయక్, సాంబశివ, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, నాగప్ప, నిజాం, రాజు, రమణ, నారాయణస్వామి, కేశప్ప, బ్రహ్మాచారి తదితరులు.

# పదవిని అడ్డం పెట్టుకోని అక్రమాలకు పాల్పడం ఏంటమ్మా..?

- వైసిపి అవినీతి అక్రమాల చిట్టా విప్పుతాం. మండల కన్వీనర్ శ్రీనివాసులు
- కమిషన్ల కోసం ఖకృతి
- కంప చెట్టు తొలగించుకుండానే అడ్డుగోడుగా బిల్లులా
- పనికి పోకుండానే ఎన్ఆర్జిఎస్ బిల్లు మెక్కిన ఎంపీపీ కుటుంబ సభ్యులు

ఆత్మకూరు, అక్టోబర్ 28 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం లో నాడు వైసిపి 2019 నుండి2024 మధ్య వైసీపీ నాయకులు ఎంత అవినీతి అక్రమలకు పాల్పడ్డారు అనేది ఉపాధి హామీ మాస్టర్లు చూస్తేనే తెలుస్తుందని మండలాన్ని అభివృద్ధి బాట పట్టించాల్సిన మండల ఎంపీపీ బాధ్యతరాహితంగా వ్యవహరిస్తూ ఉపాధి హామీలు పనికి పోకుండానే కుటుంబ సభ్యులు పేరున అడ్డగోలుగా బిల్లులు చేసుకుని అవినీతి అక్రమాలకు పాల్పడ్డారంటూ తెదేపా మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు అన్నారు. నాడు మండలంలో వైసీపీ చేసిన అక్రమాల చిట్టా పై త్వరలోనే నిగ్గు తెలుస్తామని అక్రమాలకు పాల్పడి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని నాడు

దోపిడీ కేరాఫ్ వైసీపీ నేనని తెదేపా నాయకులు అన్నారు.

వైసీపీ కన్వీనర్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ ఏకమై ఉపాధి హామీలు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతామని అలాగే బాలపోతన్న కరువు పనులు పేరుతో అక్రమంగా వసూలు చేసినది వాస్తవం కాదా. ని రైతులకు మాయమాటలు చెప్పి పాసు పుస్తకాలు చేయిస్తామని ఆశ చూపి వసూళ్లు చేసి అవినీతి సొమ్మును దండుకున్నది వాస్తవం కాదాని తెదేపా నాయకులు అన్నారు.కమిషన్లు కకృతి పాల్పడి గ్రామాల్లో సిమెంట్ రోడ్స్ వేసిన వారితో అక్రమంగా వసూళ్లు చేసింది నిజం కాదా అని పంపునూరు నుంచి పంపునూరు తండా వరకు కంపచ్చేట్లు పికుండానే వైసీపీ సర్పంచ్ అడ్డదిద్ధంగా బిల్లులు చేసుకున్నది వాస్తవం కాదా... ఇంకా మండల కేంద్రానికి చెందిన గ్రామ దేవత (ఎంపీపీ) విషయానికొస్తే ఏకంగా మేజర్ పంచాయతీలో పలు కాలనీలో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించినట్లు దొంగ బిళ్ళలు పెట్టుకుని తిన్నది వాసం కాదని అలాగే జగనన్న కాలనీ లో అక్రమంగా మట్టిని తరలించి అవినీతిలకు పాల్పడి ప్రజాధనాన్ని దోచుకున్నది నిజం కాదని మండల తెదేప



నాయకులన్నారు. ఆత్మకూరు కు దాదాపు 22 కిలోమీటర్లు త్రాగునిటీ పైపు లైన్ పేరుతో కాంట్రాక్టర్ నుండి కమిషన్ల దండకున్నది కాంట్రాక్టర్లు ఇబ్బంది పెట్టినది వాస్తవం కాదని వారు అన్నారు. వైసీపీ నాయకుడు పాపంపల్లి వాసుదేవ రెడ్డి వై. కొత్తపల్లి గ్రామ పొలంలో జూటూరు సుబ్బయ్య కి చెందిన భూమిని అక్రమంగా రెవెన్యూ రికార్డుల నందు ఎక్కించుకొని వైశ్యాస్ కు మోసం చేయడమే కాకుండా 2016 సంవత్సరం లో రైతులను ముంచి 20 లక్షలు అక్రమంగా లోన్లు తీసుకొని రైతులను ముంచింది పాపం పల్లి వాసుదేవరెడ్డి కాదా మీరు అవినీతి గురించి మాట్లాడడమేంటని, తెదేపా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల చూసి ఓర-్వలేక ఏదో నోటికి వచ్చింది వాడడం కాదని నిజా నిజాలు తెలుసుకోవాలని ఆత్మకూరు వైసీపీ నాయకులకు తెదేపా గురించి మాట్లాడే అర్హత లేదని మీరు చేసినటువంటి అవినీతి గురించి బహిరంగ చర్చకు సిద్ధమా.. ని తెదేప నాయకులు సూటిగా ప్రశ్నించారు. ఆత్మకూరు వైసీపీ నాయకులకు మీరు చేసినటువంటి అవినీతి అక్రమాలు గ్రామాల్లో ప్రజలకు పూర్తిగా అర్థమైందని, తెదేపా చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై బురద జల్లే కార్యక్రమాలు చేపడితే గ్రామస్థాయి నుండి వైసిపికి ప్రజలే బుద్ధి చెబుతారని మండల టీడీపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికారి ప్రతినిధి శశాంక్ చౌదరి, పాపం పల్లె శ్రీనివాస్ రెడ్డి, బూతు కన్వీనర్ కురువ ఓబుల్ పతి, తెలుగుత్ అధ్యక్షుడు అంకె ఆనందు, పాపం పల్లి కుల్లాయి రెడ్డి, గాలి నరసింహులు, సోషల్ మీడియా ఒడిత్త కుల్లాయి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో పోలీసు హెడ్ క్వార్టర్స్ లో రక్తదాన శిబిరం

అనంతపురం, అక్టోబర్ 28 (అనంత ప్రభ)

ప్రజల భద్రత, రక్షణలతో పాటు ప్రాణాలను నిలబెట్టడం మా కర్తవ్యమని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా ఎస్పీ గారు రక్తదానం చేశారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని షాదీఖానాలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ గారు రక్తదానం చేశారు. అనంతరం మాట్లాడారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మ కల్పించడమేనని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఆపరేషన్ల సమయంలో రక్తం పాత్ర కీలకం అవుతుందన్నారు. అలాంటి ఆపద సమయంలో మానవత్వంతో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడటం అదృష్టంగా భావించాలన్నారు. ఈనేపథ్యంలో రక్తదానం చేయడంపై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. జిల్లా ఎస్పీ గారితో సి.ఐ లు ధరణీకిశోర్ , క్రాంతికుమార్ , వెంకటేశ్వర్లు, రాజేంద్రనాథ్ యాదవ్... ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, ఎస్సై , రుష్యేంద్రబాబు, ఆర్ ఎస్ ఐ మగ్బుల్ లు రక్తదానం చేశారు. ఈరోజు మొత్తం 200 రక్తదానం చేశారు. జిల్లా సర్వజన ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు సిబ్బంది, డాక్టర్లు దాతలు నుండీ రక్తం స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ



నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, రాజేంద్రనాథ్ యాదవ్ , ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, పోలీస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్ , మగ్బుల్ , రమేష్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, శివకుమార్, పోలీసు సిబ్బంది మరియు నగరంలోని పలు విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక మరియు పట్టణ వైద్యాధికారులకు మరియు సిబ్బందికి జూమ్, కాన్ఫరెన్స్


అనంతపురం, అక్టోబర్ 28 (అనంత ప్రభ)

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి జిల్లాలో పనిచేయుచున్నటువంటి ప్రాథమిక మరియు పట్టణ వైద్యాధికారులకు మరియు సిబ్బందికి జూమ్, కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగినది, ఇందులో ముఖ్యంగా వైద్యాధికారి మరియు వైద్య సిబ్బంది ప్రజలకు ప్రత్యేకమైన శ్రద్ధతో ఆరోగ్య సేవలు అందించాలని ప్రస్తుతం తుపాన్ ఉన్నందున అంటువ్యాధులు పెరిగే అవకాశం ఉందని అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని అలాగే మంచినీటి ట్యాంకులు క్లోరినేషన్ చేయించి ప్రజలకు ఆరోగ్యకరమైన త్రాగునీటిని అందించాలని తెలియజేశారు,

వైద్యాధికారులు మరియు సిబ్బంది తప్పక తమ తమ విధులలో పనివేళలకు హాజరుకావాలని ఆదేశించడం జరిగింది,

వైద్యాధికారులు మరియు సిబ్బంది అందచేయు సేవల వలన ఆసుపత్రికి వచ్చు పేషెంట్లు సంతృప్తి చెందాలి, ప్రజలలో వైద్య సేవల పట్ల నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో ఉండే విధంగా వైద్యాధికారులు మరియు సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు,

ప్రాథమిక వైద్య కేంద్రాలు వెనుకబడి ఉన్నాయని దీనిపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో ఉండే విధంగా వైద్యాధికారులు మరియు సిబ్బంది కృషి చేయాలని



ఆదేశించారు, ప్రత్యేకంగా ప్రతి వైద్యాధికారి తమ కేంద్రమునకు ప్రాథమిక మరియు పట్టణ కేంద్రాలకు వచ్చిన రోగులకు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ నమోదు చేయాలని తెలియచేశారు, ఎవరైనా వైద్యాధికారులు గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ గాని విధులలో లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, విధులకు సరిగా హాజరు కాని వైద్యాధికారులకు మెమోలు జారీ చేయడం జరిగినది,

తిమ్మంపల్లి, నాగసముద్రం, బొమ్మనహాల్ వైద్యాధికారులకు మెమో లు జారీ చేయడం జరిగినది, ఈ జూమ్ కార్యక్రమంలో డి ఎల్ టి వో జయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , డాక్టర్ జి నారాయణస్వామి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కే సురేందర్ రెడ్డి డి.ఎస్.ఓ, ఎస్ ఓ మహమ్మద్ రఫీ, డెమో నాగరాజు, సి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ హెచ్ఈఓ, ఎపెడెమిక్ సెల్ బలరాం రెడ్డి, సి, వెంకటేష్, డిప్యూటీహెచ్ ఈవో,ఎన్ హెచ్ ఎం జరీనా, పాల్గొన్నారు,

# నగరంలోని 28పార్కులను అభివృద్ధి చేస్తాం..ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, అక్టోబర్ 28 (అనంత ప్రభ)

అనంతపురం నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా 28పార్కులను అభివృద్ధి చేస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన శ్రీనగర్ కాలనీలోని నీరు ప్రగతి పార్కును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు. మార్నింగ్ వాకర్స్, సీనియర్ సిటిజన్స్ తో కలిసి పార్కు మొత్తం తిరిగారు. వాకింగ్ ట్రాక్, జిమ్ పరికరాలను పరిశీలించారు. కొన్ని పరికరాలు దెబ్బ తినడంపై చూసి వెంటనే వాటిని మార్చాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పార్కులు షెడ్డుతో పాటు ఇతర సౌకర్యాలు కావాలని విజ్ఞప్తి చేయగా వాటిని త్వరలోనే నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 2014–19 కాలంలో ఈ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే కొత్తగా పనులు చేపట్టినట్టు చెప్పారు. 60 లక్షలతోనే వాకింగ్ ట్రాక్, బెంచీలు, కాంపౌండ్ వాల్ హైట్ పెంచడం వంటి పనులు చేసినట్లు వివరించారు.



ప్రజల సొమ్మును ఆదా చేస్తూ పనులు చేస్తున్నట్లు చెప్పారు. నగరంలో మొత్తం 28 పార్కులు ఉన్నాయని.. వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే చాలా వరకు పనులు చేశామని.. ఇంకా చేయాల్సిన వాటిపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. రాజీవ్ కాలనీలో యోగా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా పార్కులు చాలా అవసరమన్నారు. కచ్చితంగా వీటిని అభివృద్ధి చేస్తామన్నారు. నగరంలో ప్రధాన రహదారుల్లో మహిళల కోసం సులబ్ కాంప్లెక్స్ లో నిర్మిస్తున్నట్లు తెలిపారు. 9 చోట్ల స్థలాలను గుర్తించామని చెప్పారు. ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు...

## పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివి



యాడికి, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివని , వారి సేవలు సమాజానికి ఆదర్శమని హెడ్ కానిస్టేబుల్ సాంబశివ గౌడ్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం యాడికి మండల కేంద్రంలోని స్టార్ పారడైజ్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివ గౌడ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా స్మరించుకుంటామని, సమాజ శాంతి భద్రతల కోసం ప్రాణాలను అర్పించిన వీరులను స్మరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు పోలీసు విధులు, చట్టాల ప్రాముఖ్యత, సమాజంలో పోలీసు పాత్రపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పవన్‌కుమార్ రెడ్డి, మహేష్, సూర్యుడు, స్టార్ పారడైజ్ హైస్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధి నాగేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## పోలీస్ అమరవీరులకు విద్యార్థుల నివాళి



యాడికి, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఎస్ఐ వెంకటరమణ, విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులు కొవ్వొత్తులను వెలిగించి అమరవీరులకు నివాళులర్పించారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్ఐ వెంకటరమణ మరియు విశ్వనాథ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న వారందరికీ ఎస్ఐ వెంకటరమణ మరియు విజన్ హైస్కూల్ యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విజన్ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీల్లో ఆదాయ వనరులు పెంచుకోవాలి



యాడికి, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
గ్రామ పంచాయతీలు ప్రభుత్వ నిధులకే పరిమితం కాకుండా స్వంత ఆదాయ వనరులు పెంచుకోవాలని ఎంపీడీవో వీరరాజు సూచించారు. యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మంగళవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీల్లో ఆదాయ వనరుల పెంపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీర రాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ మాట్లాడుతూ, గ్రామంలో లభ్యమయ్యే వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చని చెప్పారు. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా పంచాయతీలు స్వయం సమృద్ధి దిశగా పయనించాలన్నారు. పంచాయతీలకు స్వంత ఆదాయం ఉంటేనే గ్రామాలు స్థిరమైన అభివృద్ధి సాధిస్తాయని వారు వివరించారు. సర్పంచులు, కార్యదర్శులు గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని వీర రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తూట్రాళ్లపల్లె గ్రామంలో రచ్చబండ కార్యక్రమం



యాడికి, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
వైఎస్సార్సీపీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మార్గదర్శకత్వంలో యాడికి మండలము తూట్రాళ్లపల్లెలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి వైసీపీ మండల కన్వీనర్ ఎం.సంజీవరాయుడు పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించారు. సంజీవ రాయుడు మాట్లాడుతూ ప్రైవేటీకరణ వల్ల పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత వైద్య విద్యను అందుకోవడం కష్టమవుతుంది. ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థ బలహీనపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ భర్త నాగేశ్వరరెడ్డి, కేశవరెడ్డి, ముత్యాలరెడ్డి, నారాయణరెడ్డి, పెద్దరంగస్వామి, కొండారెడ్డి, లక్ష్మిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వి.నారాయణరెడ్డి, చాకలి వెంకటప్ప, మంగల రామమోహన్, రామాంజినేయులు, నాగేష్, లక్ష్మీనారాయణమ్మ, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, సుభహన్, దాదా, రంగా, కులాశేఖరరెడ్డి, గురప్ప, లక్ష్మీనారాయణ, వీరభద్రయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.






## పిఏబిఆర్ డ్యామ్ నుండి దిగువునకు నీటి విడుదల చేసిన అధికారులు





కూడేరు, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు పెన్నాహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి మంగళవారం రోజున దిగువకు నీటిని విడుదల చేశారు. పీఏబీఆర్ డ్యామ్ రిజర్వాయర్ లెవెల్ 443 మీటర్ల కౌంటర్ పూర్తి నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు, ప్రస్తుత రిజర్వాయర్ లెవెల్ 435.750 మీటర్ సామర్థ్యానికి ప్రస్తుత నీటి నిలువ 5.357 టీఎంసీలుగా ఉంది.
లింక్ ఛానల్ ద్వారా 200 క్యూసెక్కులు, హంద్రీనీవా ద్వారా 800 క్యూసెక్కులు మొత్తం కలిపి 1000 క్యూసెక్కులు చేరుతుండగా, కుడి కాల ద్వారా 35 క్యూసెక్కులు, విద్యుత్ కు 985 క్యూసెక్కులు, త్రాగునీరుకు 55 క్యూసెక్కులు, వృధా నీరు 25 క్యూసెక్కు మొత్తం కలిపి 2100 క్యూసెక్కులు దిగివకు వెళ్తుండగా ఆరు గేట్ల ద్వారా 1100 క్యూసెక్కులు దిగునకు వదిలినట్లు పీఏపీఆర్ డ్యామ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీర్ పి .సుధాకర్ రావు, డిప్యూటీ సూపర్డెంట్ ఇంజనీర్ బి. పెంచలయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మీదేవి, రేణుక , తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ కాలనీలో త్రాగునీటి పైపులైన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎంపీడీవో భాస్కర్



శింగనమల, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో త్రాగునీటి సరఫరా సమస్య పరిష్కారంలో భాగంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు కాలనీలో జరుగుతున్న పైపులైన్ పనులను మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) భాస్కర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలనీలోని ప్రధాన వీధులు, ఇంటి కనెక్షన్లు, పైపులైన్ మార్గాలను ఆయన అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ కాలనీలో త్రాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షణ కొనసాగించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ తెలియజేశారన్నారు. పైపులైన్‌లో ఎక్కడైనా లీకేజీలు ఉన్నా వెంటనే మరమ్మతులు చేయాలని సూచించాం. ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు అందేలా చర్యలు ముమ్మరం చేస్తున్నాం" అని తెలిపారు. అలాగే స్థానికులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడంలో పంచాయతీ శాఖ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిప్పయ్య స్వామి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఆయన సిబ్బంది, స్థానిక నాయకులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ 30 వ గోల్డెన్ స్క్రీన్ సినిమా, టీవీ, నటీనటులకు నంది అవార్డులు అందజేత..




తాడిపత్రి, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
గౌరవ అతిథిగా హాజరై అవార్డులు అందజేసిన బి.యన్.రెడ్డి ఫిలిమ్స్ అధినేత, ఏపీ హెచ్ ఎస్ జి రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి
హైదరాబాద్ సత్య సాయి నిగమం శ్రీనగర్ కాలనీలో నందు రెండు తెలుగు రాష్ట్రాల సినిమా మరియు టీవీ సీరియల్ నటీ నటులకు వారి ప్రతిభను గుర్తించి స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ 30 వ గోల్డెన్ స్క్రీన్ అవార్డు లను ఫౌండర్ చైర్మన్ కెవి,గిరిరాజు 30 సంవత్సరాలుగా ఇవ్వడం జరుగుతున్నది అందులో భాగంగా ఈరోజు ముఖ్య అతిథులుగా , విశిష్ట అతిథులుగా ప్రముఖులను ఆహ్వానించి హాజరుకావాలని కోరడంతో బి.యన్.రెడ్డి ఫిలిమ్స్ అధినేత, ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా అతిథులందరితో జ్యోతి ప్రజ్వలనం వెలిగించి, చిన్నారి నృత్యాలను వీక్షించారు.
అనంతరం వచ్చిన అతిథులకు ఈ కార్యక్రమానికి శతాబ్ది టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్, కే శ్రీనివాస్ రెడ్డి,వాకృతి ఇన్ఫ్రా, ఎల్వి శేష్ కుమార్,దేవి జువెలరీస్, గౌతం సహాయ సహకారాలు అందించినటువంటి వారు వచ్చిన అతిధులకు శాలువాతో సన్మానించి మూవీ టీవీ నటీనటులకు వేదిక మీదకి పిలిచి వారికి ముఖ్య అతిథి, విశిష్ట అతిథులతో నంది అవార్డులను మరియు నిరుపేద వికలాంగులకు, చూపు లేని వారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి 5000 నగదు కవర్ అందజేయడం జరిగినది

## నిద్రగట్ట గ్రామంలో 'ప్రజా ఉద్యమం' సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఈరలక్కప్ప



మడకశిర, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా అమరాపురం మండలం నిద్రగట్ట గ్రామం నందు "రచ్చబండ" కార్యక్రమం నిర్వహించి 'ప్రజా ఉద్యమం' సంతకాల సేకరణ కార్యక్రమం అమరాపురం మండలం నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి సేకరించడం జరిగింది. అనంతరం ఇంటింటికి వెళ్లి పలువురితో సంతకాలు సేకరించడం జరిగినది. ఈ సందర్భంగా ఈరలక్కప్ప గారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రెండు సంవత్సరాలు ప్రపంచాన్ని పట్టిపీడించిన కరోనా వ్యాధితో ప్రపంచమంతా సంక్షోభంలో ఉన్నా కూడా రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ఆ సమయంలోనే ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను మంజూరు చేసి అందులో ఐదు కళాశాలను పూర్తిచేసి వాటిని ప్రారంభించి. పులివెందుల కళాశాల పూర్తి కావడంతో కేంద్ర ప్రభుత్వం కళాశాల నడపడానికి 50 సీట్లను కూడా మంజూరు చేయడం జరిగినది. కానీ ఇప్పటి కూటమి ప్రభుత్వం వాటిని ప్రారంభించకుండా అడ్డుకొని రాష్ట్రంలోని పేదలకు వైద్య విద్యను అందకుండా ప్రైవేటీకరణ చేస్తుందని పేద ప్రజల పట్ల ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు, మండల అధ్యక్షులు త్రిలోక్ నాథ్, ఎంపీపీ ఈరన్న, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు శివన్న, హేమావతి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, బి డి నరసింహారాజు, రాజేష్, గోవర్ధన్, నారాయణప్ప ప్రసాద్, భీమ్రాజు,ఊదుగురు తిప్పేస్వామి, నాగరాజు స్థానిక నాయకులు ఈరన్న, మంజునాథ్, నటరాజు, గుజ్జారప్ప, కాంతరాజు, అశోక్, రవి, స్వామి, టైలర్ మంజునాథ్,హనుమంతరాయప్ప, చిక్క నరసప్ప, లక్ష్మణ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసమే శాసనసభ్యుల కమిటీలు



అనంతపురం, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు అన్ని వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల కమిటీలను ఏర్పాటు చేశారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా అనంతపురం వచ్చిన శాసనసభ్యుల షెడ్యూల్ కులాల కమిటీ బృందానికి ఎమ్మెల్యే దగ్గుపాటి స్వాగతం పలికారు. ఆర్.అండ్.బి అతిథి గృహంలో కమిటీ చైర్మన్ కుమార్ రాజా వర్ల, సభ్యులు రోషన్ కుమార్, ఎంఎస్ రాజు, విజయ చంద్ర, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మకి పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం షెడ్యూల్ కులాలకు చెందిన నాయకులు, ప్రజల నుంచి కమిటీ సభ్యులతో కలిసి అర్జీలను సేకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో ఎస్సీ వసతి గృహాలు, రుణాలు పాటు పలు అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కమిటీల జిల్లా పర్యటన ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కారించే అవకాశం ఉంటుందన్నారు. ఎస్సీలకు అన్ని విధాలుగా న్యాయం చేసింది, గౌరవం ఇచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు

## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏడుగురుకి పరిపాలనాధికారులుగా పదోన్నతులు



అనంతపురము, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని, చైర్ పర్సన్ చాంబర్ నందు, జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద పనిచేస్తున్న ఆరుగురు సీనియర్ అసిస్టెంట్ లు మరియు ఒక పంచాయితీ కార్యదర్శి గ్రేడ్-1 మొత్తం ఏడుగురుకి పరిపాలనాధికారులుగా పదోన్నతులు కల్పిస్తూ, శ్రీ టి.ఫణి శేఖర్ రెడ్డి %-% జిల్లా ప్రజా పరిషత్, అనంతపురము, శ్రీ సి.రవి - యం.పి.పి. వజ్రకరూరు, శ్రీ వై.లోకమల్లికార్జున రెడ్డి %-% యం.పి.పి. ఆమడగూరు, శ్రీ కె.హనుమంతప్ప %-% యం.పి.పి. గుమ్మగట్ట, శ్రీ యం.క్రిష్ణా నాయక్ %-% యం.పి.పి. బెళుగుప్ప, శ్రీ హెచ్.మల్లికార్జున %-% యం.పి.పి. బత్తలపల్లి మరియు శ్రీ యు.ముత్యాల రెడ్డి - జిల్లా ప్రజా పరిషత్, అనంతపురము నకు స్థల నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు జిల్లా ప్రజా పరిషత్ కు మంచి పేరు తీసుకువచ్చేలా మరింత భాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.శివశంకర్ గారు, ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల వైద్య హక్కుల కోసం ఘనంగా కోటి సంతకాల కార్యక్రమం



మడకశిర, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
అమరాపురం మండలం నిద్రగట్ట గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో మడకశిర సమన్వయకర్త ఈర లక్కప్ప గారు, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు గారు, మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షులు శివన్న గారు, అమరాపురం ఎంపీపీ ఈరన్న గారు, నిద్రగట్ట వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఈరన్న గారు, రామకృష్ణారెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులో వైద్య విద్యను కొనసాగించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోంది.

## కార్తీకి మాసం మొదటి మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపునూరు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కార్తీకమాసం మొదటి మంగళవారం మరియు కార్తీక శుద్ధ షష్టి సంధర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం, బంగారు కవచ అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు, శ్రీ సుబ్రహ్మణ్య కళ్యాణం, మరియు రాహు కాలం పూజలో భాగంగా కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము" నిర్వహించడమైనది భక్తులు స్వామివారి అభిషేకం, కళ్యాణం మరియు హెూమము నందు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.బాబు పాల్గొన్నారు

## ఆశా కార్యకర్తగా జై.శిరీష కు నియామక పత్రాలను అందజేసిన పయ్యావుల శ్రీనివాసులు



కూడేరు, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు ఆశా కార్యకర్తలుగా నియమిత పత్రాలను మంగళవారం రోజు రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు తన స్వగృహంలో మండల తెదేపా నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చేతుల మీదుగా జె. శిరీష కు ఆశా కార్యకర్త నియామక పత్రాలను అందచేయడం జరిగినది. ఈసందర్భంగా శ్రీ పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ నియమితులైన శ్రీమతి జె. శిరీష ఆశలుగా మీ గ్రామాల్లో ప్రజలకు దగ్గరగా ఉండి వారికీ వైద్య సేవలు చేయాలనీ మరియు మంచి పేరు తెచ్చు కోవాలని తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆశాలు మరియు కూడేరు తెలుగు దేశం నాయకులు ఆర్. జయప్రకాష్, బాట వెంకటేష్, బొమ్మయ్య, నారాయణస్వామి గొల్ల వేంకటేష్ ఎద్దుల సుధాకర్ ముట్టాల అక్కులప్ప పి శ్రీధర్ నాయుడు సమక్ష్యములో తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు వారికి బొకే ఇచ్చి చాలువ తో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వైద్య సిబ్బంది, శ్రీమతి బి సరోజ, సి హెచ్ ఓ శ్రీమతి యం యశోద, మరియు శ్రీ ఏ రవీంద్ర హెల్త్ సూపర్ వైజర్స్ పాల్గొన్నారు

## ఆటో బోల్తా పదిమంది కూలీలకు తీవ్ర గాయాలు.



ఉరవకొండ, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం చిన్న ముస్తూర్,సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సోమవారం 10 మంది కూలీలకు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఉరవకొండ కు చెందిన కూలీలు ఆటోలో మూలగిరిపల్లి గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది . గాయపడిన వారిని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేశారు వీరిలో ముగ్గురికి తీవ్ర గాయాలు గురి కావడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు . ఈ సంఘటనపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## ఉరవకొండ ఎంపీడీవోకు సన్మానం



ఉరవకొండ, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
ఉరవకొండ ఎంపీడీవో బి వి రవి ప్రసాద్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందున స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బీ వీ రవి ప్రసాద్ ని కలిసి శలువాతో సత్కరించి పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోసతీష్ కుమార్ , పరిపాలన అధికార శంకర్, ,సీనియర్ అ%ఎ%సిస్టెంట్ కృష్ణ నాయక్ ,ఉరవకొండ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శిల్పా చక్రపాణి రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి వివాహ పత్రికలు అందజేసిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి





రాప్తాడు, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
రాప్తాడు మాజీ యమ్. యల్. ఏ. వై. ఎస్. ఆర్. పార్టీ నాయకులు తోపుదుర్తి ప్రకాశరెడ్డి తన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కూతురి వివాహానికి రావాలంటూ శ్రీశైలం మాజి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధారెడ్డిని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాద్‌లో వారివారి నివాసాలకు వెళ్లిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు. వివాహ ఆహ్వానపత్రికలు అందజేశారు. కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న కోరారు

## రోడ్డుకు అడ్డంగా ఉన్న చిరు వ్యాపారాలు దుకాణాలు తొలగించండి



ఉరవకొండ, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణం నందు 2014,2019 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో ఉరవకొండ అభివృద్ధికి దిశగా నడిచేందుకు గాను ఉరవకొండ బళ్లారి బైపాస్ హైవే నుండి గుంటకల్ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు చేయించడం జరిగినది. అప్పుడు ఉరవకొండ టవర్ క్లాక్ నుండి ఉరవకొండ పోలీస్ స్టేషన్ వరకు ఖాళీగా రోడ్డు ఎంతో ఆహ్లాదంగాను ఎంతో అందంగా కనిపించేదని ఇప్పుడు రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారస్తులు ఆక్రమించుకోవడంతో ట్రాఫిక్ సమస్య మొదలైంది అన్నారు.కానీ ఇప్పుడు మాత్రం అలా కనిపించడం లేదు. ఎందుకంటే ఉరవకొండ టవర్ క్లాక్ వద్ద నుండి సబ్ రిజిస్టర్ ఆఫీస్ వరకు ప్రభుత్వ హైస్కూల్ ,కాలేజీ కాంపౌండ్ కు అనుకుని కట్టలు, తడకలతో షెడ్లు మాదిరిగా నిర్మించుకుని వ్యాపారం చేసుకుంటుండగా మరి కొంతమంది అయితే ఉత్త ఖాళీ స్థలం పట్టుకొని బాడుగలకు ఇచ్చుకొవడం జరిగిందని తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. మరి కొంతమంది అయితే ఇక్కడి నుంచి అక్కడి వరకు నాదే అనే విధంగా కట్టెలు పాతుకొని హద్దులు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. వీటివల్ల చిన్న పెద్ద వాహనాలు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. అంతేకాకుండా స్కూల్ పిల్లలు స్కూల్ నుండి బయటకు రావడానికి కూడా చాలా ఇబ్బందిగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా స్కూల్ మెయిన్ గేట్ వరకు కూడా ఇరువైపులా ఆటోలు పెట్టుకొని వ్యాపారాలు చేసుకోవడం తాడుకుల కొట్టాలు నిర్మించుకోవడం వల్ల స్కూలు పిల్లలకు అటు ఇటు వచ్చే వాహనాలు కనపడగా రోడ్డు ప్రమాదాలు అయ్యే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నవి. కావున టవర్ క్లాక్ వద్ద నుండి రిజిస్టర్ ఆఫీస్ వరకు స్కూలు కాంపౌండ్ కానుకుని ఉన్న షెడ్లను అన్నిటిని తొలగిస్తే పిల్లలు స్కూల్ వదిలినప్పుడు స్కూల్ కి వెళ్లేటప్పుడు కాంపౌండ్ కానుకుని ఉన్న కాలువపై నడుచుకుంటూ స్కూలుకి వెళ్లేందుకు గాని బయటికి రావడానికి గాని చాలా వరకు సేఫ్టీ గా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి దీనిపై వెంటనే స్పందించి అక్కడ ఉన్న తడకల షెడ్లను మరియు ఆటోలను తొలగించవలసినదిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. తాసిల్దార్ కలిసిన వారిలో స్కూల్ కమిటీ చైర్మన్ గోపాల్, వార్డ్ మెంబర్ రామాంజనేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాఉద్యమంలా కోటి సంతకాల సేకరణ.
## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కడదరబెంచి,డొనేకల్లులో సంతకాల సేకరణ.



ఉరవకొండ, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
విడపనకల్ మండలం కడదరబెంచి, డోనేకల్ గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూటమి ప్రభుత్వం పేద,మధ్యతరగతి ప్రజలకు వైద్యవిద్యను దూరంచేయాలన్న దుర్బుద్ధికి నిరసనగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వై.విశ్వేశ్వర్ రెడ్డి,యువనేత వై.ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో కడదరబెంచి,డొనేకల్ గ్రామాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రైవేటీకరణను స్వాగతిస్తే రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా పేద,మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య కఠిన తరమవుతుందని, కాబట్టి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ విధానాన్ని వ్యతిరేకించాలని,రాబోవు రోజులలో ప్రజాఉద్యమంలా మారి,కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద వైఖరిని విడనాడి,వెంటనే ప్రైవేటీకరణ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు రాకెట్ల అశోక్ కుమార్,మండల కన్వీనర్ రమేష్,విడపనకల్ మండల సీనియర్ నాయకుడు కరణం భీమరెడ్డి,మండల ఉపాధ్యక్షుడు బోయ నాగేంద్ర,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్,నాయకులు హంపయ్య,హేమంత్,గోపాల్,బద్రి,శేఖర్, మారయ్య,చిదంబరంరెడ్డి,రమేష్ రెడ్డి,బ్రహ్మానంద రెడ్డి,గిరి,రామంజి, నందరెడ్డి,ముని తదితరులు పాల్గొన్నారు

## రాగులపాడు గిరిజన గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెట్టండి



ఉరవకొండ, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
వజ్రకరూరు మండలం రాగులపాడు గిరిజన గురుకుల పాఠశాలలో 2025 సంవత్సరం స్కూలు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటిదాకా పిల్లలకు చికెన్ మరియు కోడిగుడ్లు అందని ద్రాక్షగా మారాయి. ఈ విషయంలో జిల్లా అధికారులకు మభ్యపెట్టి ప్రస్తుతం ఉన్న ప్రిన్సిపాల్ మరియు గతంలో ఇన్చార్జిగా పనిచేసిన వార్డెన్ మరియు ప్రిన్సిపల్ అన్ని రకాలుగా పిల్లలకు ఇవ్వకుండా 18 వేల రూపాయలు మైనస్ లో ఉందని పిల్లలకు అందించే విధంగా మా దగ్గర తగినంత సొమ్ము లేదని కరాకండిగా చెబుతున్నారు. ప్రిన్సిపాల్ ను ప్రశ్నించేందుకు.. ఎవరు రాకూడదని.. ప్రభుత్వం జీవో జారీ చేసిందని వస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించిన మొదలుపెట్టాడు. ప్రస్తుతం విద్యార్థులు సౌకర్యాలు మరియు భోజన వసతులపై అడిగితే ఇలాంటివి బెదిరింపులకు పాల్పడుతున్నాడని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మరియు ప్రజల పక్షాన పోరాడుతున్న వారు ప్రశ్నించేందుకు వెళ్ళినప్పుడు ఈ విధంగా ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నాడు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ప్రస్తుత ఇన్చార్ ప్రిన్సిపాల్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా పిల్లల భోజనాలపై మరియు వారికి అందాల్సిన గుడ్లు, అరటి పళ్ళు, చికెన్ లాంటివి పెట్టకుండా మైనస్ లో ఉన్నామని పిల్లలకు పెట్టకుండా అందరిని ద్రాక్ష లాగా చేస్తున్నారు. ప్రిన్సిపల్ ,హాస్టల్ వార్డెన్తో కుమ్మక్కై.. సొమ్ములు తింటున్నారు. ఈ విషయం బయటకు వస్తుందన్న అంశాన్ని దాచిపెట్టి తన రుబాబుని చూపిస్తున్నాడంటూ పిల్లల తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నారు

## తాసిల్దార్ కార్యాలయం ఎదుట కౌంటర్ రైతులు ధర్నా




ఉరవకొండ, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
విడపనకల్ల మండలం తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది వేల్పుడ గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆంజనేయస్వామి దేవాలయ భూముల కౌలు రైతులకు సిసిఆర్స్ కార్డులు ఇవ్వాలని అన్నదాత సుఖీభవ ఇవ్వాలని నూతన కవులు చట్టం చేయాలని భూముల కవులు రైతులకు బ్యాక్ రుణాలు ఇవ్వాలని ఈ క్రాఫ్ట్ నమోదు చేయాలని తుఫాను వల్ల నష్టపోయిన కవులు రైతులకు రైతులకు వేరుశనగ పంట మొక్కజొన్న పంట కంది పంట ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స

## ధర్మవరం పట్టణంలో ఐక్యతా యాత్రకు వేగంగా సన్నాహాలు



ధర్మవరం, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
భారతదేశ ఉక్కుమనిషి, జాతీయ ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఐక్యతా యాత్ర కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ధర్మవరం పట్టణంలో కూడా జాతీయ ఐక్యతకు సంకేతంగా ఐక్యతా యాత్రను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రధాన అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో హరీష్ బాబు మాట్లాడుతూ ు సర్దార్ వల్లభభాయి పటేల్ గారు భారతదేశాన్ని ఏకతా బంధంతో కట్టిపడేసిన మహానేత. ఆయన జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరగబోయే ఐక్యతా యాత్ర రాజకీయాలకు అతీతమైన జాతీయ కార్యక్రమం. ధర్మవరం పట్టణంలో జరగబోయే ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ ు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, సామాజిక సంస్థలు ు అందరూ ఐకమత్యంతో పాల్గొని దేశభక్తి భావనను ప్రదర్శించాలి, అన్నారు. హరీష్ బాబు ఈ సందర్భంగా ప్రతి విద్యాసంస్థలో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని, యువతలో దేశభక్తి మరియు ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేలా చేయాలని సూచించారు

## తెల్లవారుజామున ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు



అనంతపురం, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలో పారిశుధ్య సమస్యపై ఇవాళ తెల్లవారు జామున ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు చేశారు. కోర్టు రోడ్డు లోని రెండవ మస్టర్ కార్యాలయానికి ఆకస్మికంగా వెళ్లారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామితో కలిసి ఈ తనిఖీలు నిర్వహించారు. అక్కడ కార్మికుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అయితే 100% హాజరు ఉండటం మీద ఆరా తీశారు. నెలరోజుల్లో ఒక్కరు కూడా గైర్హాజరు కాలేదా అంటూ అధికారులను ప్రశ్నించారు. 2వ సర్కిల్ పరిధిలో పారిశుధ్య పరిస్థితి పై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడే ఎందుకు ఫిర్యాదులు వస్తున్నాయని ప్రశ్నించారు. సచివాలయ కార్యదర్శులు ఎంతమంది వచ్చారు... వారు ఎక్కడ విధుల్లో ఉన్నారన్నది తెలుసుకున్నారు. ప్రతిరోజు ఉదయం ఫీల్డులో శానిటరీ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. పారిశుధ్య పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే అక్కడ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. పారిశుధ్య కార్మికులకు విధి నిర్వహణలో అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. సుందర అనంతగా మార్చడానికి ప్రతి, శానిటరీ ఇన్స్పెక్టర్, మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

## మహిళలకు రుణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
స్వయం సహాయక సంఘాల సభ్యులను ఇక నుంచి ఎవరు మోసం చేయలేరని ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు మన డబ్బులు-మన లెక్కలు యాప్ ను తీసుకొచ్చారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తెలిపారు. నగరంలో అర్బన్ టిడిపి కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీనగర్ కాలనీ నందు మహిళా సంఘాల నేతలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని 4పంచాయతీల్లోని 322సంఘాల్లోని 1691 మంది సభ్యులకు 20.30 కోట్ల రూపాయల రుణాలను అందజేశారు. బ్యాంకు లింకేజీ, సిఐఎఫ్, ఉన్నతి ద్వారా వచ్చిన రుణాలకు సంబంధించిన చెక్కులను డిఆర్డిఏ, సెర్ప్ అధికారులతో కలిసి స్వయం సహాయక సభ్యులకు అందజేశారు. అనంతరం మన డబ్బులు-మన లెక్కలు యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు కొందరు వ్యక్తుల్ని నమ్మి డబ్బులు చెల్లించేవారని.. అయితే వారు మోసాలు చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఇలాంటి మోసాలను అరికట్టేందుకు ఈ యాప్ తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందులో ఎవరైనా సరే సులభంగా తమ అకౌంట్లో ఎంత ఉంది.. ఎంత డబ్బులు చెల్లించామన్న వివరాలను తెలుసుకోవచ్చన్నారు. చదువురాని వారు సైతం కేవలం వాయిస్ లేదా రెండు బటన్లతో వివరాలు తెలుసుకోవచ్చన్నారు. అత్యంత పాదర్శకంగా వ్యవస్థ ఉండేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దీనిని తీసుకొచ్చారన్నారు. మహిళలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకి మొదటి నుంచి గౌరవమని.. డ్వాక్రా వ్యవస్థను తీసుకువచ్చిందే ఆయన అన్నారు. దీని ద్వారా మహిళలకు ఇంట్లో గౌరవం పెరిగిందని.. ఎలాంటి షూరిటీ లేకుండా రుణాలు తీసుకోగలిగేది ఒక మహిళా సంఘాలు మాత్రమేనన్నారు. పారిశ్రామికవేత్తలు సైతం 30శాతం రుణాలు చెల్లించలేదన్నారు. కానీ స్వయం సహాయక సంఘాల సభ్యులు మాత్రం 99శాతం మంది




బ్యాంకులకు తిరిగి చెల్లించారన్నారు. గతంలో ఐదు లక్షల వరకు రుణాలు తీసుకునే అవకాశం ఉండేదని.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 8లక్షల వరకు రుణాలు తీసుకునే అవకాశం కల్పించారన్నారు. విద్యాలక్ష్మీ పథకం ద్వారా వారి పిల్లలకు చదువులకు 4శాతం వడ్డీతో రుణాలు ఇస్తారన్నారు. కల్యాణ లక్ష్మీ పథకం ద్వారా పిల్లల వివాహాలకు 4శాతం వడ్డీతోనే రుణాలు ఇస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. యాప్ ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శైలజ, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, కాశీ విశ్వేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, టిఎన్టియూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మహిళా నాయకురాలు చరిత, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప, ఎస్ ఎం భాష, ఈడిగ నాగభూషణం, సికిందర్, శ్రీనివాస్ గౌడ్, టిడిపి నాయకులు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇంటిస్థలాలు ,ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తాం




ఓడి చెరువు, అక్టోబర్ 28 (అనంత ప్రభ)
నిరుపేదలకు ఉపయోగకరమైన ఇంటి నివాస స్థలాలను తక్షణం గుర్తించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రెవిన్యూ అధికారులకు సూచించారు. ఓడి చెరువు మండల కేంద్రంలోనీ మామిల్లకుంట్లపల్లి పంచాయతీలో ఉన్న ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములతో పాటు గతంలో ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాల్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులతో కలసి మంగళవారం పలు ప్రభుత్వ స్థలాల ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు.ఖాళీగా ఉన్న స్థలాలను, ఇంకా ఇళ్లు నిర్మించుకోని ఇళ్లను ఎమ్మెల్యే ,మాజీ మంత్రి పరిశీలించారు. ముందుగా వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులకు ఎదురౌతున్న అడ్డంకులను రెవిన్యూ అధికారులతో ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అడిగి తెలుసుకొన్నారు. తక్షణం వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా రెవిన్యూ అధికారులు సోషల్ వెల్ఫేర్ అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు వేగవంతం చేసేలా చూడాలని సూచించారు. అదేవిధంగా మహమ్మదాబాద్ క్రాసింగ్ వేమారెడ్డి పల్లి, కొండకమర్ల జంక్షన్, ఎం కొత్తపల్లి రెవిన్యూ పొలం, ఇనుగలూరు పొలంలోని ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులతో కలిసి వారు పరిశీలించారు. ప్రభుత్వ భూములను ప్రజా అవసరాల కోసం ఉపయోగపడేలా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహంతో పాటు వడ్డే ఓబన్న శ్రీకృష్ణదేవరాయలు, యోగి వేమన తదితర విగ్రహాల ఏర్పాటుకు తదితర ప్రాంతాలలో స్థలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని సంరక్షించాలని కొన్ని రెవిన్యూ అధికారులకు సూచించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కంచె ఏర్పాటు చేసి వాటిని ప్రజా అవసరాల కోసం ఉపయోగ పడేలా చూడాలనీ కోరారు. త్వరలో ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలు ,నూతన ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తుందని ,ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని ప్రభుత్వ భవనాలను గుర్తించిన ఈ ప్రభుత్వ భూముల్లో నిర్మించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారులు తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కూటమి పార్టీల నాయకులు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర,మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, ఓడిసి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం ,కంచి సురేష్, మస్తానమ్మ ,కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

AP 4PG 29 10 2025 WEDNESDAY qxp_Layout 1 28-10-2025 08:58 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




## చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోషన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com